# దేవుని మహిమ యొక్క నిరీక్షణ

## Hope of God's Glory

**పాఠ్యోద్దేశము :** ఒక క్రైస్తవుని గుణములోను వ్యక్తిత్వ వృద్ధిలోను పటిష్టపరచు శక్తివలె దేవుని మహిమయందు పాలుపంచుకొను దర్శనము ఎలా ఉన్నదో తెలియజేయుట.

**లేఖనములు :** రోమా 5:2-5.

**పద నిర్వచనము :**

1. నిరీక్షణ (ఎల్పిస్, Elpis) అనూకూలమైన మరియు నిశ్చయత గల ఆశ.
2. మహిమ (డొక్సా, Doxa) మంచి అభిప్రాయము నుండి ఫలితముగా వచ్చు గౌరవము
3. శ్రమ (త్లిప్సిస్, Thlipsis) ఒత్తిడి, వేదన.
4. సహనము (హుపొమోనె, Hupomone) ఓపిక, తాలిమి, కొనసాగింపు.
5. యోగ్యమైన గుణము (డెక్సైన్, Dexine) అనుభవము, ఋజువు, పరీక్ష.

## పాఠము

విశ్వాస న్యాయము క్రైస్తవులకు దేవునితో సమాధానమును అనుగ్రహించును. క్రైస్తవులమైన మనం దేవునితో సమాధానపర్చబడిన తర్వాత, దేవుని మహిమలో పాలు పంచుకొనుటకు నిరీక్షించు ధైర్యముగలవారమైయున్నాము (రోమా 5:2). మన గుణములోను మరియు వ్యక్తిత్వ అభివృద్ధిలోను ఈ దర్శనము యొక్క స్పష్టత నిశ్చయముతో కూడిన కారకముగా ఎలా మారుతుందో ఈ పాఠంలో నేర్చుకుందాము.

దేవుని మహిమలో పాలు పంచుకొనుట అనుదానిని అర్థము చేసుకొనుటకు మహిమ అనుపదమును మనము తప్పక అర్థము చేసుకోవలెను. మహిమ అంటే ప్రాథమికముగా మంచి అభిప్రాయమును కలిగియుండుట. మనము మంచి అభిప్రాయమును పొందుదమనేది దేవుని గూర్చియేనా? పరలోకములో మనకు బాగా తెలిసిన భవనముల వలె ఉండునని దేవుని మహిమ తరచుగా చెప్పబడినది; బంగారపు వీధులు, మరియు ముత్యముల ద్వారములు. అయిననూ, దేవుని మహిమ తరచుగా దేవుని లక్షణములైయున్నది. 2 కొరింథీ. 3:17,18 లో మనము ఆశించు కీలక సమాచారము ఉన్నది. మనము ఆయన మహిమ స్వరూపములోనికి మార్చబడగలము అని మనం కనుగొన్నాము. మన వ్యక్తిత్వమును మనము మార్చుకోగలము. ఈ లేఖనములో, మహిమ అనునది యేసు క్రీస్తు యొక్క వ్యక్తిత్వము. క్రీస్తు మహిమయు దేవుని మహిమ వంటిదే (హెబ్రీ. 1:3).

మనము నీతిమంతులముగా తీర్చబడు ఫలితముగా దేవునితో క్రైస్తవులుగా సమాధానము కలిగియుండుటను బట్టి, మనము దేవుని యొక్క మహిమకరమైన లక్షణములను చూడగలము. ఆత్మ స్వరూపుల సమాజమునందు దేవునితో పాటు పాలుపంచుకోగలమని మనం నిరీక్షించగలము. ఆయన మహిమ స్వభావము లోనికి మనలను "తిరిగి ఆవిష్కరణ" చేసుకొనుటకు మనము నిరీక్షించగలము (గలతీ. 6:15; కొలొస్స. 1:27). దేవుని కార్యరూపకమైన పరిశుద్ధ మాహిమ అనునది దేవుని నీతి యొక్క ప్రదర్శనయై యున్నది. దేవుని మహిమయందు అతిశయపడు నిరీక్షణ అనునది మన జీవితాలలో పటిష్టపరచు శక్తిగా మారును. దేవుని నీతి యొక్క ప్రదర్శన చేత మన దైనందిన ప్రవర్తనానుసారమైన లక్ష్యములు దృఢపర్చబడతాయి.

ఈ భూమి మీద లక్ష్యముతో కూడిన జీవితము యొక్క విలువను గూర్చి ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉన్నారు. చాలా దూరమైన లక్ష్యమును వారు పూర్తి చేసిన తరువాత జీవితములు పతనమగు స్థితిని మనము చూచితిమి. మరొక లక్ష్యము కొరకు ప్రణాళిక **లేదు** గనుక ఇలా జరిగింది. మనము దేవుని మహిమను మన లక్ష్యముగా కలిగి యున్నప్పుడు, భౌతిక మరణము వరకు మరియు భౌతిక మరణము ద్వారా ఇది మన కొరకు పనిచేస్తుంది. సమయము గతించిన తరువాత మహిమ కొరకు క్రైస్తవుల ప్రాముఖ్యమైన లక్ష్యము నిత్యత్వములో ఉంటుంది. ఇప్పటి సమయములో మనము శిక్షణ పొంది సేవించెదము (1 పేతురు 4:7-10). మనం మన వారసత్వమును కలిగియున్న తర్వాత విశ్రాంతి కలుగుతుంది (2 కొరింథీ. 1:21, 22; హెబ్రీ. 4:9).

ఒక లక్ష్యము మన కొరకు పని చేయును అంటే అది మన స్వాభావిక అవసరతలను తీర్చడానికి మన కార్యక్రమమములన్నిటిని పటిష్టపరచును. మనము ఈ కోరికలను ఈ పాఠములలో స్వాస్థ్యముగా పొందుకొనిన కోరికలని (దేవుడిచ్చిన) సూచిస్తాము. మానవాళి యొక్క కొన్ని స్పష్టమైన కోరికలు ఆకలి, సాంఘిక అంగీకరణ, సాధించుట మరియు భద్రత. లైంగిక తలంపు మనము పరిపక్వత చెందుచుండగా అభివృద్ధియగును; అయిననూ, ఇది స్వాభావికమైనదే, కాని నేర్చుకొనినది కాదు. ఆరోగ్యకరమైన వివాహముల కొరకు ఇది కోరికలతో కూడిన శక్తి.

ఈ కోరికలలో ఏదైనా సంతృప్తి పొందక ఆగినట్లయితే మనము దానిని సవాలుగా చూస్తాము. మన ప్రస్తుత వ్యక్తిత్వాన్ని వృద్ధి చేసుకొన్న సందర్భాలు ఇవే. అనేకమైన ఓటములను చవిచూసిన వ్యక్తి భయముతోను కోపముతోను అధిగమించబడిన వ్యక్తిత్వాన్ని కలిగియుండవచ్చు. సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొని తన స్వాభావిక అవసరతల సంతృప్తిని పొందుటకు సరియైన ఉద్రేక వైఖరిని నేర్చుకొన్న వ్యక్తి, విశ్వాసముతోను ప్రేమతోను అధికమించబడిన వ్యక్తిత్వాన్ని కలిగియుంటాడు. చాలా మంది ప్రజలు తమ వ్యక్తిత్వము తయారు చేసుకొనుటలో నాలుగు ఉద్రేక వైఖరులలో కొన్నిటిని కలిగియుంటారు. మన ప్రస్తుత జీవితాలను అధిగమిస్తున్నది

ఏమిటనేది ప్రశ్న. అయిననూ, మన ముఖ్య లక్ష్యం నిత్యత్వమునందు దేవుని మహిమలో పాలు పంచుకొను నిరీక్షణయైనప్పుడు, మనం జీవిత లక్ష్యాలను స్వీకరించడానికి శక్తిమంతుల మవుతాము మరియు మన జీవిత లక్ష్యాలను చేరుకొనే కార్యక్రమంలో భాగంగా వాటిని ఉపయోగిస్తాము. విశ్వాసము మరియు ప్రేమలపై ఆధారపడిన పవిత్రత త్రోవపై వెళ్లేవారు యేసుచేత బోధింపబడిన ఇతర ఉద్రేకాలను నేర్చుకొని వృద్ధి చేసుకొంటారు (మత్తయి 5:3-10).

ఇక్కడ ఇది ఇలా పనిచేయును. దేవుని మహిమ, భాగముగా, దేవుని పరిపూర్ణమైన మరియు పరిశుద్ధ వ్యక్తి, కాబట్టి దేవుని నిత్య సన్నిధిలో ఒక చోటును ఆనందించుటకు వ్యక్తిత్వమును వృద్ధి చేయుటయే మన లక్ష్యమైయున్నది. యేసు పర్వత ప్రసంగము నుండి చెప్పిన ఒక మాటను తీసుకొని, అది మన లక్ష్యమైయున్నదని చెప్పవచ్చు", "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు." (మత్తయి 5:48).

దేవుని స్వంత స్వభావమును మన లక్ష్యముగా ధరించుకొనినప్పుడు, ఆయన స్వభావమువలె మనలను వృద్ధి చేసుకొనుటకు ఇది సహకరించును. ఇదే మనం ఇష్టపడే శిక్షణాభ్యాసము. అయితే ఈ శిక్షణ యొక్క ప్రతి నిమిషము మనము ఆనందించక పోవచ్చు; అయిననూ, మనస్సులో మన "విశ్వాస గురి"ని ఉంచుకోగలిగితే శిక్షణ పొందుటకు యివ్వబడిన అవకాశమును బట్టి మనము సంతోషించెదము. విశ్వాస నిర్వచనంలో మాట్లాడబడిన మన నిరీక్షణే ఈ లక్ష్యము (హెబ్రీ. 11:1; రోమా 8:24, 25). ఈ కసరత్తులన్నింటిని "సమస్యలు" అని లోకము పిలుచుచున్నది. అవి క్రైస్తవుల కొరకు శిక్షణా తరగతులు. కాబట్టి మనము సవాళ్లను సమస్యగా పరిగణింపము. అవి పరీక్షలు, లేదా మన వాక్యములో పౌలు ఇలా అన్నాడు, "శ్రమలయందును అతిశయపడుదము." మన భౌతిక శరీరము నుండి మన ఆత్మ విడిచి వెళ్ళు వరకు దేవుని మహిమలో అతిశయించుటయను మన లక్ష్యము కొరకైన శిక్షణ తప్పక కొనసాగవలెను. మన శిక్షణా తరగతిలో సహనము అనునది చాలా ప్రాధాన్యతను కలిగియుంది. ఈ సుగుణము కేవలం శ్రమల క్రమశిక్షణ చేత పొందగలము (రోమా 5:3,4; 8:35-37).

మనము సహనము కలిగియుండాలా లేదా అని దీర్ఘముగా అంచనా వేయనక్కర లేదు. మన తరువాతి శ్రమ మనకు జవాబు ఇస్తుంది. ఒకవేళ మన శోధన మనకు సహనమును ఇవ్వకపోతే, అది మన స్వాధీన కేంద్రమును విచ్ఛిన్నముచేస్తుంది. దేవునితో జీవించుటకు నిరీక్షణ కలవారమగు గుణమును వృద్ధి చేసుకొను మన లక్ష్యముతో ఒకే రీతిగా ఆలోచనను, క్రియను చేయలేము. ఈ శోధన, ఒక శ్రమ సహనమును వృద్ధి చేయుననునది ఎంతో కాలము ఉండదనునట్లుగా కనిపిస్తుంది. ఇప్పుడు అది సమస్యగా ఉండి మన సమాధానమును తీసివేసి మరియు మన లక్ష్యము పోవుటకు కారణమగును. అయిననూ, మన శ్రమకు ఫలితముగా సహనము ఉండి నప్పుడు, మన మనస్సు (స్వాధీన కేంద్రము) పరిస్థితి యొక్క స్వాధీనములో నిలచును. మనము జీవనియమ మార్గంలో నిలచియుంటాము (రోమా 8:2).

క్రైస్తవులు దేవుని కుమారులైనందున, మన హృదయాలపై మనస్సులపై దేవుడు తన శాసనములను వ్రాయుచున్నాడు, మన శోధన కాలములో దేవుని శాసనము లేదా చట్టము స్వాధీనమందున్నది (హెబ్రీ. 8:10, రోమా 9:29). ఈ రకమైన అనుభవం మన గుణమును పరీక్షించును అలాగే బలపరుచును. ఒకవేళ ఎక్కువ శ్రమలు వచ్చిననూ అది మనలను సిద్ధపరచును, అదే సమయములో, ప్రభువు సేవ నిమిత్తము మనలను మరింతగా సిద్ధపర్చును. "పతనము" తరువాత ఆదాము నందున్న జీవితముగా దేవుని కొరకు బిడ్డలను వృద్ధిపరచుటకు శ్రమల చేత క్రమశిక్షణ కలిగిన జీవితముగా నున్నది (హెబ్రీ. 12:5-11).

రోమా 5:1-5 లో పౌలు ఆలోచనా సరళిని బట్టి మనము ఇప్పుడు ఎక్కడ ప్రారంభించితిమో మరలా అక్కడ ఉన్నాము. అంటే మనము నిరీక్షణతో (2వ వచనం) ప్రారంభించితిమి, మరియు మన శ్రమలతో మంచి అనుభవము తరువాత, మనము నిరీక్షణకు (5వ వచనం) తిరిగి వచ్చితిమి. అతడు అంటున్నాడు, దేవుని మహిమ యొక్క నిరీక్షణలో మనము ఆనందించుదుము. ఈ నిరీక్షణ సమాధానము యొక్క ఫలితమైయున్నది. శ్రమలు ఓర్పును ఎలా కలిగిస్తాయో 3వ వచనము నుండి మనము అర్థము చేసుకున్నాము. మరియు ఓర్పు యోగ్యమైన గుణమును తెచ్చును. యోగ్యమైన గుణము నిరీక్షణ ఇస్తుంది. నిజము అది ఇంకా నిరీక్షణయే కాని మనము ఇంకా ముందుకు వెళ్ళియున్నాము, చెప్పుటకు మాత్రము, రెండవ వచనములో వెనక్కి వచ్చాము. ఆ విషయము నొద్ద, దేవుని మహిమలో అతిశయించు దర్శనమును పొంది యున్నాము. మన నిరీక్షణ ఇప్పుడు మధురమైనది ఎందుకంటే దేవుని స్వభావము వంటి గుణమును వృద్ధి చేసుకొనుటకై ఒక కార్యక్రమములో మనము చేర్చబడితిమి. మనము మన లక్ష్యమును చేరియుండలేదు. కాని మనము సరియైన శిక్షణలోఉన్నామని ఒప్పింపచేయబడితిమి ఎందుకంటే పరిశుద్ధాత్మ సన్నిధి చేత దేవుడు మరియు యేసు మనతో ఉన్నారు.

ఇప్పుడు మన కొరకు దేవుని ప్రణాళికలో యేసు వంటి గుణమును వృద్ధి చేసు కొనుటయనేది మొదటిది. ఇది కష్టతరమైన కార్యక్రమము కాని ఆదే సమయములో పూర్తి శిక్షణకు ఒక్కసారి మనల్ని మనము అప్పగించుకుంటే ఇది చాలా ఆసక్తిని మరియు బహుమానమును ఇచ్చు కార్యక్రమము. పూర్తి కార్యక్రమము యొక్క భాగములలో ప్రాముఖ్యమైనది ఏమిటంటే మనము ఎదుగుదల చెందునప్పుడు, ఫలితములను బట్టి మనము ఎన్నడూ నిరుత్సాహపడజాలము. వ్యర్థముగా శ్రమ పడితిమి అని ఏమాత్రమును భావించము.

నిరీక్షణ అనునది యోగ్యమైన గుణము చేత వృద్ధి చేయబడినది, ఈ యోగ్యమైన గుణము శోధనల వలన వృద్ధియైన ఓర్పుతో వచ్చినదైయుండి, ఇది ఎన్నడూ నిరుత్సాహపరచదు. ప్రజలు వారి తొలి సంవత్సరములను మొదలుకొని వారి మరణ పడకల వరకు సంతోషము కొరకు నిరీక్షించుదురు. కొన్నిసార్లు లక్ష్యములను చేధించుటకు శోధనల సంవత్సరములను కోరు గొప్ప పనులను వారు తీసుకొందురు. ఇది వారు నిరీక్షించునది సంతోషమును తెచ్చుటకై చేయును. సమస్యలు తలెత్తుట వలన మరియు పరిస్థితుల మార్పు వలన, వారు తరచుగా తీవ్రమైన నిరుత్సాహమునకు గురవుదురు. ఒక కారణము కొరకు పోరాడిన తరువాత ఎక్కువైన నిరుత్సాహము మరొకటి ఉండదేమో, అది మనలను నిరుత్సాహపరచుటకైయున్నది. "క్రీస్తునందున్న" మన నిరీక్షణ మనలను నిరుత్సాహపరచదు అని తెలుసుకొనుట సౌలభ్యముగా నుండును. పరిశుద్ధాత్మ చేత మన హృదయములలో దేవుని ప్రేమ కుమ్మరింప బడుచున్న వాస్తవమునకు లేఖనము అద్భుతముగా వర్ణించును. ఈ అనుభవములో ఏ విధముగా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరిపంబడెను? ఈ లోకములో పరిశుద్ధాత్ముని సహవాసము చేత దేవుడు మనతో తండ్రి వలె సహవసించును. సందేహము లేదు; కార్యక్రమము యొక్క మొదటి అనుభవము లేకుండా ఈ వాక్యమును గ్రహించలేము (రోమా 5:5, గలతీ. 4:6).

యోగ్యమైన గుణము మరియు దేవుని ప్రేమ మధ్య సంబంధము ఉన్నది. గుణమును వృద్ధి చేసుకొనుటలో ఆయన యొక్క ప్రేమ అను లక్షణము ఉన్నత స్థానముగా ఉన్నది (2 పేతురు 1:5-8). పౌలు అన్నాడు, "వీటన్నిటిపైన పరిపూర్ణతకు అనుబంధమైన ప్రేమను ధరించుకొనుడి" (కొలొస్స. 3:14). దేవుని స్వంత మహిమ స్వభావమునకు గుణము వృద్ధి చేసుకొను కార్యక్రమములో నిరీక్షణ అనునది మనకు ప్రోత్సాహకరమైనది, మానవునిలో మరియు మానవుని పైన దేవుని ప్రేమ యొక్క కుమ్మరింపును బట్టి ఆలాగున జరుగును. మానవాళి అర్హత పొందకపోయిననూ యేసుక్రీస్తును పంపుట చేత దేవుడు తన ప్రేమను కుమ్మరించెను. కనుక క్రైస్తవులు పరిశుద్ధాత్మ నివాసమునుబట్టి దేవుని సహవాసమును ఆనందించగలరు.

మనము మన ప్రేమను మన శోధనలలో కుమ్మరించి, ప్రేమను మన గుణములో ఒక భాగముగా వృద్ధి చేసుకుందాము. మొదటిగా ప్రేమించకుండా ప్రేమను వృద్ధి చేయలేము. క్రైస్తవులతో నిరంతరము సహవాసములో ఉండు పరిశుద్ధాత్మ దేవుని ప్రేమను పూర్తిగా అభ్యసించుటకు శక్తి కలిగెను (5వ వచనము). దేవుని ప్రేమ స్వభావమును గూర్చి తరువాతి పాఠములో చర్చించెదము.

దేవుని మహిమలో పాలుపంచుకోవాలనే నిరీక్షణ, మన కోరికలను తీర్చడానికి మన కార్యక్రమాలన్నిటిని పటిష్టపరస్తుంది అని చెప్పడం ద్వారా మనం ముగిద్దాం. దేవుని కుమారునిగా వృద్ధి చెందడం అనేది ప్రతి కోరికను శ్రమల సమయంలో కూడా తీర్చగల లక్ష్యమైయున్నది. మనం "చేయడానికున్న చిత్తము" (will to act) లోని శక్తి అనేది మన స్వాభావిక అవసరతలు మరియు వాటి సంతృప్తి కొరకై మనం ఎన్నుకొనే లక్ష్యాల మధ్య వృద్ధి చేయబడుతుంది.

## చర్చ కోసం ప్రశ్నలు

1 దేవుని మహిమ అంటే ఏమిటి?

2 మనము దేవుని మహిమవలె నుండుటకు కారణమగు మనలను గూర్చి మనము మార్చుకొనునది ఏమిటి?

3 నిత్యత్వములో దేవుని మహిమ యందు అతిశయించు దర్శనమును క్రైస్తవులు ఏ విధముగా పొందగలరు?

4 నిత్యత్వములో దేవుని మహిమయందు అతిశయపడుట అంటే ఏమిటి?

5. ఇప్పుడు మనకు దేవుని మహిమయందు అతిశయించు నిరీక్షణ ఎట్టి విలువై యున్నది?

6 నిత్యత్వపు లక్ష్యమును చేధించుటకు అన్ని సవాళ్ళను తీసుకొని వాటితో క్రైస్తవులు ఎలా పనిచేయగలరు?

7 ప్రజలు కఠినమైన శిక్షణకు తమ్మును ఎందుకు అప్పగించుకొందురు ?

8 దేవుని మహిమను నిత్యత్వపు లక్ష్యముగా మనము కలిగియున్నప్పుడు క్రైస్తవులు ఆనందముగా తీసుకొను శిక్షణా అభ్యాసమును వివరించుము?

9 మన శిక్షణా పద్ధతియందు ఓర్పు అనునది చాలా ప్రాముఖ్యమైనది, ఎందుకు?

10 శ్రమతో మనము ఓర్పు లేనివారమైతే ఏమి జరుగును?

11 మన నిరీక్షణ యొక్క నిరుత్సాహమును దేవుని ప్రేమ ఎలా ఆపగలదు (రోమా 5:5)?

12 దేవుని ప్రేమను సంపూర్తిగా అభ్యసించగలుగుటకు మనలో ఉన్న వ్యక్తి ఎవరు?